ఖైరతాబాద్

నమస్తే తెలంగాణ | శనివారం 20 జనవరి 2024
SATURDAY, JANUARY 20, 2024

గురుకులాల్లో ప్రవేశాలు

జూబ్లీహిల్స్, జనవరి 19: నందన వనంలోని జూబ్లీహిల్స్ తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో ప్రవేశాలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పైళ్ల ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో మెరిట్ ఆధా రంగా, 5వ తరగతిలో మైనార్టీయే తర విద్యార్థులను లక్కీ డీప్ ద్వారా ఎంపిక చేస్తామన్నారు. ఫిబ్రవరి 6వ తేదీలోగా ఆన్‌లైన్, లేదా నందనవ నంలోని విద్యా సంస్థలో నేరుగా దర ఖాస్తులు అందజేయాలన్నారు.

చనిపోయాడనుకొని..

వెంగళరావునగర్, జనవరి 19: చనిపోయాడనుకొని.. ఓ వ్యక్తికి అంత్యక్రియలు చేసేందుకు సిద్ధమ య్యారు. ఈ క్రమంలో శరీరం నుం చి అలికిడి రావడం గమనించిన కుటుంబసభ్యులు.. అతడిని దవాఖా నకు తరలించి చికిత్స చేయిస్తున్నారు. కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. వెంగళరావునగర్ కాలనీకి చెందిన ప్రైవేట్ ఉద్యోగి చంద్రశేఖర్‌కు హైబీపీ రావడంతో కుటుంబీకులు ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించారు. బ్రెయిన్‌డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించి.. కుటుంబసభ్యుల అంగీ కారంతో వెంటిలేటర్‌ను తొలగించా రు. గురువారం ఎర్రగడ్డలోని శ్మశాన వాటికలో అంతిమ సంస్కారాలకు ఏర్పాట్లు చేశామని, చంద్రశేఖర్ శరీ రంలో కదలికలను గమనించి వెంట నే గాంధీ దవాఖానకు తరలించామని కుటుంబీకులు వెల్లడించారు.

ఓటరు నమోదు, సవరణలకు స్పెషల్ క్యాంపులు

- అర్హులంతా నేడు, రేపు సద్వినియోగం చేసుకోవాలి
- బూత్ లెవల్ అధికారుల సమా వేశంలో ఈఆర్వో సేవా ఎస్లావత్

జూబ్లీహిల్స్/బంజారాహిల్స్, జనవరి 19: అర్హులైన వారు ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవాలని, ముసాయిదా ఓటరు జాబి తాలో తమ పేరు సరిచూసుకోవాలని జూబ్లీ హిల్స్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, యూసు ఫ్‌గూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సేవా ఎస్లా వత్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని అన్ని పోలింగ్ స్టేషన్‌ల్లో నేటి నుంచి రెండు రోజుల పాటు పోలింగ్ సిబ్బంది అందు బాటులో ఉంటారని తెలిపారు. శుక్రవారం యూసుఫ్‌గూడ జీహెచ్‌ఎంసీ 19వ సర్కిల్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీ ఎస్లావత్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పారదర్శక ఓటరు జాబితా సిద్ధం చేసేందుకు చర్యలు తీసుకుం టున్నామన్నారు. పోలింగ్ స్టేషన్లు సందర్శించి పోలింగ్ సిబ్బందికి నూతన ఓటరు నమోదు, సవరణ, అభ్యంతరాలను తెలియజేయాలని సూచించారు. 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ మేరకు శని, ఆదివా రాల్లో నిర్వహించే స్పెషల్ క్యాంపులను సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమా వేశంలో ఏఈఆర్వోలు ఏఎంసీ కమల్, బాల రాజ్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ రాణి, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

మరో అవకాశం..

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శని, ఆదివారాల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని జీహెచ్ ఎంసీ సర్కిల్-18 డీఎంసీ ప్రశాంతి తెలిపా రు. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో శనివారం, ఆదివారం రెండు రోజులు బీఎల్‌వోలు అందుబాటులో ఉండి.. కొత్త ఓటర్ల నుంచి దరఖాస్తులు స్వీక రించనున్నారని పేర్కొన్నారు. 18 ఏండ్లు నిం డిన వారందరూ కొత్త ఓటర్లుగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా లో తప్పొప్పుల సవరణ, చనిపోయిన వారి పేర్లు తొలగింపు, చిరునామా మార్పు తదితర దరఖాస్తులను కూడా ఆయా పోలింగ్ కేంద్రా ల్లో అందజేయవచ్చని, ఈ అవకాశాన్ని అంద రూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బీఎల్‌వోల సమావేశంలో మాట్లాడుతున్న ఈఆర్వో సేవా ఎస్లావత్

మచ్చ ప్రభాకర్ సేవలు మరువలేనివి

సమాజానికి పద్మశాలి సంఘం నేత దివంగత మచ్చ ప్రభాకర్ అందించిన సేవలు మరువలేని వని ఎమ్మెల్సీ ఎల్.రమణ, అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి అన్నారు. శుక్రవారం నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో మచ్చ ప్రభాకర్ సంస్మ రణ సభ జరిగింది. పలువురు మచ్చ ప్రభాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అనిల్, పద్మశాలి సంఘం ఇంజినీర్స్ విభాగం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు. – హిమాయత్‌నగర్

నేత్ర ఔషధ పరిశోధనలో విప్లవం

జూబ్లీహిల్స్, జనవరి 19: నేత్ర ఔషధ పరిశోధనను విప్లవాత్మకంగా మారుస్తూ.. కంటి వ్యాధులపై అధ్యయనమే లక్ష్యంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో నగరంలోని కల్లం అంజిరెడ్డి క్యాంపస్‌లో 'డాక్టర్ చిగురుపాటి నాగేశ్వర రావు ఓక్యులర్ ఫార్మాకాలజీ రీసెర్చ్ సెంటర్' ను శుక్రవారం ప్రారంభించారు. గ్రాన్యూల్స్ ఇండియా లిమి టెడ్ మాజీ చైర్మన్, గుంటూరుకు చెందిన ప్రముఖ సర్జన్ దివంగత డాక్టర్ చిగురుపాటి నాగేశ్వర రావు స్మృత్యర్థం ఈ అత్యాధునిక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వక్తలు పేర్కొ న్నారు. కార్యక్రమంలో రీసెర్చ్ హెడ్ డాక్టర్ సంహితా రాయ్, గ్రాన్యూల్స్ ఇండియా లిమి టెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమాదేవి చిగు రుపాటి, ఎల్వీ ప్రసాద్ ఈసీ డాక్టర్ ప్రశాంత్ గార్గ్ పాల్గొని అంధత్వ నివారణకు అంది స్తున్న సేవలను వివరించారు.

నిర్మాణ వ్యర్థాలు పారబోస్తే..

లక్ష రూపాయల ఫైన్

రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్‌ఎంసీ ఉప కమిషనర్ రవికుమార్ ఆదేశం

బండ్లగూడ, జనవరి 19: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఖాళీ స్థలాల్లో ఎవరైనా చెత్త డంపింగ్ చేస్తే భారీ మొత్తంలో ఫైన్ వసూలు చేయాలని రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్‌ఎంసీ ఉప కమిషనర్ రవికుమార్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయ న తన కార్యాలయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధి కారులు, పారిశుధ్య అధికారులతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఇటీవల మూసినదితో పాటు సర్కిల్ పరిధిలోని ఇతర ఖాళీ స్థలాల్లో భవన నిర్మాణ దారులు వ్యర్థాలను, చెత్తను తీసుకొచ్చి వేస్తు న్నారని, అనేక ఫిర్యాదులు వస్తున్నాయన్నా రు. ఇక నుంచి రాజేంద్రనగర్ జీహెచ్‌ఎంసీ సర్కిల్ పరిధిలోని ఖాళీ స్థలాల్లో ఎవరైనా లారీల్లో భవన నిర్మాణ వ్యర్థాలు, ఇతర చెత్తా చెదారాలు తీసుకొచ్చి డంపింగ్ చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బందిని ఆదేశించారు. మొదటిసారి తప్పు చేసిన వారిపై రూ.25 వేల ఫైన్ విధించాల న్నారు. రెండోసారి రూ. 50,000, మూడో సారి లక్షల రూపాయల ఫైన్‌ను విధించాల న్నారు. శనివారం నుంచి అధికారులు తప్పని సరిగా విధుల్లో ఉండాలని, భవన నిర్మాణం వ్యర్థాలను డంప్ చేసే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో సమావేశమైన జీహెచ్‌ఎంసీ ఉప కమిషనర్ రవికుమార్

యూసుఫ్‌గూడలో జడ్సీ స్నేహ శబరీష్ పర్యటన

జూబ్లీహిల్స్, జనవరి 19: యూసుఫ్‌గూడ సర్కిల్‌లో శుక్రవారం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్ పర్యటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సేవా ఎస్లా వత్, వివిధ విభాగాల అధికారులతో కలిసి సమస్యలను పరిశీలించారు. జీహెచ్‌ఎంసీ 19వ సర్కిల్‌లో రోడ్ల విస్తరణ, పార్కుల నిర్వ హణ, పారిశుధ్య సమస్యలు, అభివృద్ధి పను ల వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఈఈ యు.రాజ్‌కుమార్, ఏఎంఓ హెచ్ డాక్టర్ కె.ఎస్. రవి, యూబీడీ మేనేజర్ యూసుఫ్ పాషా అధికారులు పాల్గొన్నారు.

వింగ్స్ ఇండియా ప్రదర్శనకు వచ్చి..

బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి

వెంగళరావునగర్, జనవరి 19: బేగంపేట ఎయిర్ పోర్ట్‌లో వింగ్స్ ఇండియా- 2024 ప్రదర్శనకు హాజర య్యేందుకు వచ్చిన ఓ వ్యక్తి శుక్రవారం తాను బసచేసిన హోటల్ గదిలో బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై మృతి చెందాడు. ఎస్సార్‌నగర్ ఇన్‌స్పెక్టర్ పి.వి.రాంప్రసాద్‌రావు కథనం ప్రకారం.. ముంబైకి చెందిన హనీ క్రిపాలిని (36) గల్లం గర్ ఇన్సూరెన్స్ బ్రోకర్స్ సంస్థకు ఉపాధ్యక్షులుగా వ్యవహ రిస్తున్నారు. బేగంపేటలో విమానయాన ప్రదర్శనకు హాజ య్యేందుకు ఈ నెల 17 వ తేదీ రాత్రి ముంబైకి చెందిన నీరవ్ ఠాకూర్‌తో కలిసి నగరానికి వచ్చాడు. ఎస్సార్‌నగర్ లోని హోటల్ క్రిష్ ఇన్ లో వీరిద్దరూ వేర్వేరు గదుల్లో బస చేశారు. గురువారం ఉదయం హనీ క్రిపాలినికి ఫోన్ చేసిన నీరవ్ ఠాకూర్ బేగంపేట విమానాశ్రయానికి ఎప్పుడు వెళ్దా మని అడిగాడు.. ఉదయం 8.30 గంటలకు వెళ్దామని చెప్ప డంతో ఆ సమయానికి మళ్లీ ఫోన్ చేశాడు. ఎంతకూ అతడు ఫోన్ తీయకపోవడంతో అనుమానం వచ్చి హోటల్ సిబ్బం దితో కలిసి మాస్టర్ కీస్ సహాయంతో గది తలుపులు తెరి చారు. మంచంపై అపస్మారక స్థితిలో పడి ఉన్న కృపాలినిని వెంటనే పోలీసుల సాయంతో సమీపంలోని ప్రభుత్వ ఆస్ప త్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం ప్రాథమిక నివేదికలో క్రిపాలిని బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతిచెంది ఉండవచ్చని వైద్యు లు తెలిపినట్లు ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు.

మూసీ పరీవాహక ప్రాంతంలో..

వీధి దీపాలను ఏర్పాటు చేయండి

అత్తాపూర్, జనవరి 19: అత్తాపూర్ డివిజన్ పరిధిలో వీధి దీపాలు లేక వాహ నదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. లంగర్‌హౌజ్ సంఘం బ్రిడ్జీ నుంచి అత్తాపూర్ పి.వి. ఎక్స్‌ప్రెస్ వే పిల్లర్ నంబర్ 122 వరకు మూసీ పరీవా హక ప్రాంతం వీధి దీపాలు లేక పూర్తిగా అంధకారంలో ఉంటోంది. రాత్రి సమ యంలో లైట్లు లేక వాహనదారులు, పాదచారులు అనేక ఇబ్బందులు పడుతు న్నారు. వీధి దీపాలు లేకపోవడంతో మూసీ పరీవాహక ప్రాంతాల్లో గుర్తు తెలి యని వ్యక్తులు మట్టి, వ్యర్థాలను తీసుకొచ్చి డంప్ చేస్తున్నారు. ఈ విషయాలపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాంతంలో నూతనంగా వీధి దీపాలను ఏర్పాటు చేస్తేనే సమస్య పూర్తిగా పరిష్కారమవుతుందని ప్రజలంటున్నారు. ఇప్పటికైనా అధికా రులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మంత్రి సీతక్కను కలిసిన కాంగ్రెస్ నాయకులు

గ్రామ పంచాయతీల్లో సమస్యలు పరిష్కరించాలి

శంషాబాద్ రూరల్, జనవరి 19 : రాష్ట్ర మంత్రి సీతక్కను ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జల్లపల్లి నరేం దర్, శంషాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ సంజయ్ యాదవ్ శుక్రవారం కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. గ్రామా లను ఆదర్శంగా అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని మంత్రి హామీ ఇచ్చి న్నట్లు వారు తెలిపారు.

ప్రభుత్వ విద్యను పటిష్టపర్చాలంటూ..

తెలంగాణలో ప్రభుత్వ విద్యావ్యవస్థను పటిష్టపర్చాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి విద్యార్థులతో పోస్టుకార్డు క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టామని ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధి ఆర్.వెంకట్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో పోస్టుకార్డులను దయల్ యువర్ విలేజ్ సంస్థ ప్రతినిధి సురేశ్‌గుప్తా, చైల్డ్ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ ప్రతినిధి సీహెచ్ లక్ష్మీనారాయణ, మదర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కె.సాయిలక్ష్మి, సువర్ణ, భాగ్యతో కలిసి ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కస్తూర్బాగాంధీ బాలికా విద్యాల యాల్లో బోధించే సరిపోను ఉపాధ్యాయులు లేరని, సరైన గదులు, మౌలిక వసతులు లేవని వెంకట్ రెడ్డి ఆరోపించారు. ఇటీవల కేంద్రం విడుదల చేసిన పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ నివేదిక ప్రకారం దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో తెలంగాణ 31వ స్థానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. – ఖైరతాబాద్, జనవరి 19



22న హైదర్‌నగర్‌లో ప్రత్యేక శోభాయాత్ర

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రాణప్రతిష్ఠ శుభ సందర్భంగా ఈ నెల 22న ప్రత్యేక శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు కూకట్‌పల్లి ఇస్కాన్ సంస్థ అధ్యక్షుడు మహాశృంగదాస్ తెలిపారు. శుక్రవారం హైదర్‌గూడలో ఆయన మాట్లాడుతూ.. హైదర్‌నగర్‌లోని మైసమ్మ మందిరంలో హారతితో శోభాయాత్ర ప్రారంభమై.. నిజాంపేట్ చౌరస్తా, జేఎన్‌టీయూ మీదుగా హుడా పార్కింగ్ వరకు కొనసాగుతుందన్నారు. అయోధ్యలో మెగా అన్నప్రసాద వితరణ చేస్తు న్నామని తెలిపారు. ఈ సమావేశంలో సంస్థ మహిళా విభాగం కో-ఆర్డినేటర్ శ్రీవాణి, సభ్యులు సునీల్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. – హిమాయత్‌నగర్, జనవరి 19

భవనం పైనుంచి పడి విద్యార్థి మృతి

మణికొండ, జనవరి 19: ప్రమాద వశాత్తు ఓ విద్యార్థి భవనం పైనుంచి పడి.. చికిత్స పొందుతూ మృతి చెం దాడు. ఈ ఘటన నార్సింగి పోలీస్‌స్టే షన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథ నం ప్రకారం.. మణికొండకు చెందిన లోహిత్‌రెడ్డి(23) విద్యార్థి. వీజేఐటీ కళాశాలలో చదువుకుంటున్నాడు. శుక్ర వారం ఉదయం కళాశాలకు వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి బయటకు వెళ్లాడు. మధ్యాహ్నం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ పక్కన ఉన్న భవనం పైనుంచి లోహిత్‌రెడ్డి పడిపోయాడని, రాయదు ర్గంలోని కిమ్స్ ఆస్పత్రికి తరలిస్తున్నా మని తల్లిదండ్రులకు సమాచారం వచ్చింది. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి వెళ్లారు. చికిత్స పొందుతూ లోహిత్ రెడ్డి మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారిం చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వైద్య శిబిరం

వ్యవసాయ యూనివర్సిటీ, జనవరి 19: రాజేంద్రనగర్‌లోని ఆర్‌సీ కృషి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రాజేం ద్రనగర్‌లోని అంబేద్కర్ మెయిన్ సెంటర్‌లో నిర్వహించిన వైద్య శిబి రంలో దాదాపు 150కి పైగా ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి, విజన్ హాస్పిటల్, కోకాపేట, యార్లగడ్డ ఆర్థోపెడిక్ స్పైనే హాస్పిటల్ డాక్టర్లు, టెక్నీషియన్స్ పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య సేవలం దించారు. ఈ శిబిరంలో సంస్థ అధ్య క్షుడు శ్రీనివాస్‌బాబు, కార్యదర్శి జగ దీశ్వర్, రొటేరియన్ గవర్నర్ రాంప్ర సాద్ పాల్గొన్నారు.

అసంపూర్తి పనులను పూర్తిచేయాలి

- కమిషనర్‌ను కలిసి విన్నవించిన వట్టినాగులపల్లి నాయకులు

మణికొండ, జనవరి 19 : నార్సింగి మున్సి పాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి గ్రామంలో అసంపూర్తిగా ఉన్న పనులను తక్షణమే పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవా లని కోరుతూ శుక్రవారం స్థానిక నాయకులు కమిషనర్ సురేందర్‌రెడ్డిని కలిసి విన్నవిం చారు. ఆ తర్వాత నాయకులు మున్సిపల్ డీఈ నర్సింహులును కలిసి సమస్యలను వివ రించారు. గ్రామ పరిధిలోని ఇందిరమ్మకాల నీలో అంతర్గత మురుగునీటి వ్యవస్థ పనులు ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో అసం పూర్తిగా మిగిలిపోయి ఉన్నాయని విన్నవిం చారు. అదేవిధంగా.. గత కొన్నాళ్లుగా గ్రామ ప్రధాన రహదారి పనులను అసంపూర్తిగా వది లివేయడంతో నిత్యం రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నదని తెలిపారు. అంతేగాక, రహదారులు దుమ్ము రేపుతుండ టంతో ప్రజలు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని స్థానిక కాంగ్రెస్ పార్టీ మున్సి పాలిటీ కార్యదర్శి మైలారం ప్రదీప్‌కుమార్ కమిషనర్‌కు విన్నవించారు. అధికారులకు పలుమార్లు విన్నపాలు చేసి అలసిపోయా మని, వేసవికాలం ముగిసేలోపు పూర్తిచేసేం దుకు సంబంధిత అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ప్రదీప్‌కుమార్ అధి కారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం కౌన్సిలర్ గున్నాల అమరేందర్ రెడ్డి, నాయకులు ఎం.నరేందర్, బి.రాము, డి.శివ, అభిలాష్, రామకృష్ణ, బాబు తదిత రులు పాల్గొన్నారు.

నార్సింగి మున్సిపల్ డీఈ నర్సింహులును కలిసి సమస్యలను విన్నవిస్తున్న కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి, యువనాయకులు ప్రదీప్‌కుమార్ తదితరులు

పార్క్ చేసిన బైక్‌లు చోరీ

బంజారాహిల్స్, జనవరి 19: వైన్‌షాపు ముందు పార్క్ చేసిన బైక్ మాయమైంది. ఈ ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరి ధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. హకీంపేట నివాసి అలీ అబ్బాస్ ఈ నెల 17న ఫిలింనగర్‌లోని హైదరాబాద్ వైన్ మార్ట్ వద్దకు మద్యం సేవించేందుకు వచ్చి.. తన హీరో హోండా బైక్‌ను పార్కింగ్ చేశా డు. అరగంట తర్వాత వచ్చి చూడగా తన బైక్ కనిపించలేదు. శుక్రవారం ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

☛ ఇంటి ముందు పార్కింగ్ చేసిన బైక్ మాయమైన ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టే షన్ పరిధిలో జరిగింది. టోలీచౌకిలోని రాహుల్ కాలనీ నివాసి మహ్మద్ మహ మూద్ ఈ నెల 17న రాత్రి బైక్‌ను ఇంటి ముందు పార్కింగ్ చేసి ఇంటిలోకి వెళ్లాడు. మరుసటి రోజు ఉదయం బయటకు వచ్చి చూడగా పార్కింగ్ చేసిన తన బైక్ కనిపించ లేదు. ఈ మేరకు బాధితుడు శుక్రవారం ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యా దు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పేదలకు అండగా.. నాణ్యమైన వైద్యం

- ప్రజల ఆశీస్సులే సంపదగా వైద్యదంపతుల శ్రీకారం
- కేవలం రూ.200లకే నాణ్యమైన వైద్య సేవలు
- ఖానాపూర్‌లో 'ఎస్తేర్స్' ఆస్పత్రిని ప్రారంభించిన శాండల్‌వుడ్ సొసైటీ ఆఫ్ ఇండియా సంస్థ చైర్మన్ సిరిగిరి రవీందర్

మణికొండ, జనవరి 19: పేదలకు అండ గా.. అతితక్కువ ధరకే కార్పొరేట్ ఆస్పత్రి స్థాయి నాణ్యమైన వైద్యాన్ని అందించాలన్న సంకల్పం ఆ దంపతులది. లక్షల జీతాలను వదిలేసి.. సమాజంలో తమవంతు పాత్రను పోషించాలన్నది వారి ఆశయం. పేదోడి ఆశీ స్సులే మా సంపాదన.. అన్న లక్ష్యంతో ఆ దంపతులు తీసుకున్న ఆదర్శప్రాయమైన నిర్ణ యానికి సెల్యూట్ చెప్పకతప్పదు.

విదేశాల్లో అత్యుత్తమ యూనివర్సిటీల్లో వైద్య విద్యను అభ్యసించడంతో పాటు అక్కడి కార్పొరేట్ ఆస్పత్రుల్లో విధులు నిర్వహించే అవకాశాలు వచ్చినా.. వదిలేసి నగరంలోని ప్రధాన ఆస్పత్రులైన ఏఐజీ, కాంటినెంటల్, యశోద, సిటిజెన్ లాంటి ఆస్పత్రుల్లో అత్యు త్తమ సేవలందించిన వైద్యురాలు కె.ప్రేం దేజి, అమెరికాలో ఫిట్‌నెస్, బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో ప్రత్యేకత వైద్య విద్యను అభ్యసించిన డాక్టర్ అజరయ్య దంపతులు. వీరిద్దరూ ప్రపంచం లోని అనేక దేశాల్లో వైద్య వృత్తిలో డిగ్రీ పొం ది.. సమాజానికి తమ వంతుగా సేవలందిం చాలన్న సంకల్పానికి శ్రీకారం చుట్టారు. డాక్టర్ అజరయ్యకు ఫిట్‌నెస్, బాడీట్రాన్స్‌ఫర్మే షన్లలో అపార అనుభవం ఉండటంతో దేశ వ్యాప్తంగా అనేక మంది సెలబ్రిటీలు ఆయన అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూస్తుం టారు. ఈ దంపతులిద్దరిదీ ఒకే ఆలోచన కావ డంతో మనిషిగా పుట్టి సంపాదించడం కాదు.. మహనీయుల్లా ఆశయాలను సాధించాలన్న ఉద్దేశంతో కేవలం రూ.200లకే నాణ్యమైన వైద్యాన్ని అందించాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే ప్రముఖ వ్యాపారవేత్త శాండల్ వుడ్ సొసైటీ ఆఫ్ ఇండి యా సంస్థ చైర్మన్ సిరి గిరి రవీందర్ సహకారంతో నార్సింగి మున్సి పాలిటీ ఖానాపూర్‌లో 'ఎస్తేర్స్' పేరిట ఆస్ప త్రిని ప్రారంభించారు.

రూ.200లకే నాణ్యమైన వైద్యం..

ఎల్లప్పుడూ పేదప్రజలకు అండగా ఉం టూ.. కేవలం రూ.200 లకే నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు ఈ ఆస్పత్రి అందు బాటులో ఉంటుందని వైద్యులు అజరయ్య, ప్రేం దేజిలు అన్నారు. సమాజంలో డబ్బులు కాదు.. ప్రజల ఆశీస్సులే మా సంపాదనగా భావించి ముందుకు వచ్చామన్నారు. ఖానా పూర్‌లో మేము ప్రజలకు సేవలందించేందుకే ముందుకు వచ్చామన్నారు.

ఖానాపూర్ గ్రామంలో ఎస్తేర్స్ ఆస్పత్రిని ప్రారంభించి వైద్యం చేయించుకుంటున్న జాతీయ శాండల్‌వుడ్స్ అధినేత రవీందర్, కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి తదితరులు

అభినందనీయం

అమెరికాలో చదువుకొని.. దుబాయ్, ఆస్ట్రేలియా దేశాల్లో సేవలందించిన అజ రయ్య, ఫిలిప్పిన్స్‌లో వైద్య విద్యను చదు వుకొని నగరంలోని ప్రధాన ఆస్పత్రుల్లో సేవలందిస్తున్న డాక్టర్ ప్రేం దెజీ పేదలకు సేవలందించడమే ప్రధాన లక్ష్యంగా ఎస్తేర్స్ ఆస్పత్రిని స్థాపించడం సంతో షంగా ఉందన్నారు.

– శాండల్‌వుడ్ సొసైటీ ఆఫ్ ఇండియా సంస్థ చైర్మన్ సిరిగిరి రవీందర్



21న వాక్ ఫర్ ఎంపవర్ హర్

చైల్డ్ రైట్స్ అండ్ యూ (క్రై) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 21న నెక్లెస్ రోడ్‌లో 'వాక్ ఫర్ ఎంపవర్ హర్' పేరుతో ర్యాలీని నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ తెలంగాణ, ఏపీ ఆపరేషన్స్ హెడ్ చెన్నయ్య తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లను విద్యార్థినులు సత్య, సోని, సౌమ్యతో కలిసి ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా ఉమెన్ సేఫ్టీ వింగ్ ఏడీజీపీ శిఖా గోయల్, నిర్మాణ, కాస్ట్యూమ్స్ డిజైనర్ శ్రావ్య శర్మ హాజరవుతున్నారని తెలిపారు. – ఖైరతాబాద్, జనవరి 19

PUBLIC NOTICE

The Public in general hereby informed by this Public Notice that my Client, Sri. Arisipathy Jyothsna, D/o. Late Dr. Amruth Rao, Age: 51 years, Occu: Pvt. Employee, R/o. Flat.No.106/B, H.No.8-3-979/1-2-4-6, Vishnu Splendors, Srinagar Colony, Yellareddyguda, Hyderabad-73 Late Dr. Arisipathy Amruth Rao, blessed with Four sons and a daughter, who died on 28.01.2008 intestate leaving behind his wife A. Elizabeth, Four sons namely 1. A.Abraham Lincon, 2. A.Ahron Arther, 3.A. Paul Eliazer 4. John Caleb All are R/o. Hyderabad and a daughter namely A.Jyothsna as his legal heirs and my client is very obedient towards her family members and was helpful as a family member in a closest family member's lifelong social support system and celebrated their highs and gave them comfort when they're at their lows. Even though, some conflicts, disagreements and misunderstandings are took place. These turbulent family relationships can have long-lasting effects on her health and well-being. Due to attitude and affairs of the some of the family members, above said my client has decided to disown her younger brother namely Sri Arisipathy John Caleb which includes entail disinheritance, familial exile, or shunning, or all three from all her movable and immovable properties and also from her day to day life. Anybody dealing with Sri. Arisipathy John Caleb are doing so at his/her/their own risk and responsibility and my client wouldn't be responsible for any act, deed or dealing done by Sri. Arisipathy John Caleb from this day onwards and in spite of this notice in the event of any transaction took place which is illegal and not binding on my client, under the above circumstances.

Sd/- SRI CH.SATISH M.COM., LL.B.
Advocate
Address: Plot No.269, Road No.5M, Krishna Nagar Colony, Moul-Ali, Hyderabad-500040,TS.,
Ph.No. 040 35932457, Mobile 9177577267
Email: satishch.advocate@gmail.com